కొత్త దారులు-2

# జేన్ గుడాల్



నవతెలంగాణ
పబ్లిషింగ్ హౌస్

కె.బి.గోపాలం



1

# కొత్త దారులు

**న**డక తెలిసివాళ్లందరూ నడుస్తారు. నడిచేవాళ్లందరూ దారి వెదుకుతారు. కనబడిన దారి వెంట గమ్యం తెలిసినా, తెలియకున్నా, ముందుకే అనుకుని నడుస్తారు. కొన్నిసార్లు ఈ నడక తెలియకుండానే సాగుతుంది. అంటే అది అలవాటయిన దారికింద లెక్క. మతిమరుపు మనిషి అయితే తప్ప, ఎవరూ తమ ఇంటికి దారి వెతుక్కోనవసరం లేదు. మేతకు వెళ్లిన పశువులు సాయంత్రం బుర్ర కిందకు వేసుకుని బద్ధకంగా నడుస్తూ వచ్చి తమ చోటికి చేరుకుంటాయి. ఆలోచనలేని మనుషులు అదే పద్ధతిలో అనుకోకుండానే తమ చోటికి వచ్చి చేరుకుంటారు.

కొంతమంది మనుషులు మాత్రం కొత్త దారులను వెతుకుతూ, కొత్త ప్రదేశాలకు చేరుకుంటారు. వారి వెంట మరెవరయినా నడిస్తే, అక్కడ దారి ఏర్పడుతుంది. కొన్ని

సందర్భాలలో మాత్రం ఈ దారి వెదకడం ఒక్కరివల్ల కాదు. ఇప్పుడు మనం ఒక గొప్ప మనిషి గురించి కొన్ని ముచ్చట్లు తెలుసుకోబోతున్నాం. పరిశోధన ఎలాగుంటుందో తెలియదు. ఫలితాలు ఎలాగుంటాయో తెలియదు. అడవులలో జంతువుల మధ్యన ఒంటరిగా బతకాలన్నది మాత్రం మొదటి రోజే అర్థమయింది. అయినా సరే సిద్ధం అంటూ ఆమె నడుం బిగించి పనిలోకి దూకింది. అటువంటి పరిశోధకురాలి కథ ఇది.



ప్రొఫెసర్ లూయీ లీకీ

ఆమె అంతగా చదువుకున్న మనిషి కాదు. చిన్ననాటి నుంచి జంతువులంటే ఎంతో ఇష్టంగల మనిషి. అనుకోకుండా ఆఫ్రికా అడవులలో చింపాజీలను గురించి పరిశోధించే అవకాశం ఆమెను వరించింది. అప్పటివరకు ఎవరూ ఆ రకం పరిశోధనలు చేసింది లేదు. అక్కడ ఎక్కువ మంది మనుషులు ఉండే అవకాశం అంతకన్నా లేదు. మనుషులను చూచి దూరంగా పారిపోయే అడవి జంతువులను గురించి పరిశోధించడం అంటే ఎంతో ఓపికతో కూడుకున్న పని. సంవత్సరాల పాటు జరగవలసిన పని. ఆశ్చర్యంగా జేన్ గుడాల్ జీవితమంతా గోంబీ అడవులలోనే జరిగింది. భర్త, పిల్లవాడు కూడా అక్కడే ఉన్నారు. ఇవాళ ప్రపంచంలో చింపాజీలను గురించి తెలిసిన సమాచారానికి జేన్ గుడాల్ ఒక్కరే ఆధారం. ఆమె జీవితమంతా ఆ రంగంలోనే గడిచింది.

జేన్ గుడాల్ మామూలు పద్ధతిలో చదువుకుని పనిలో దిగిన పరిశోధకురాలు కాదు. అయినా ఆమె ఈ ప్రపంచంలో మరెవరూ చేయని సాహసం చేసి చింపాంజీల గురించి పరిశీలించడానికి అడవులకు వెళ్లింది. మామూలు చదువు లేకున్నా చివరికి ఆమె డాక్టరేట్ పట్టాన్ని కూడా పొందింది. అది నిజానికి గొప్ప విషయం కాదు. కానీ మనిషికి అన్నిటికన్నా దగ్గరి జాతిగా గుర్తింపు పొందిన చింపాంజీలను గురించి ఆమె చేసిన పరిశోధనకు వచ్చిన గుర్తింపు ఒక డాక్టరేట్ కన్నా ఎంతో ఎక్కువ.



3

# ఆఫ్రికా అవకాశం

1956లో జేన్ గుడాల్ జీవితం ఒక మలుపు తిరిగింది. ఒక ఉత్తరం రావడంతో ఆ మలుపు మొదలయింది. బడిలో ఒకప్పుడు తనతో కలిసి చదువుకున్న క్లో అనే అమ్మాయి ఆ ఉత్తరాన్ని రాసింది. వాళ్లు ఆఫ్రికాలోని కీన్యా దేశంలో పంట పొలాలు కొన్నారు. చూడడానికి బాగుంటుంది, అక్కడి రమ్మంటూ ఆమె జేన్‌కు ఉత్తరం రాసింది. ఇక జేన్ ఆనందానికి అంతులేదు.

ఆమె ఒక్క గెంతు వేసి వచ్చేస్తున్నాను అని బదులిచ్చింది!

ఆఫ్రికా దాకా వెళ్లాలి. అందుకు చాలా డబ్బులు కావాలి. లండన్ నగరంలో జీవితమే ఖర్చుతో కూడినది. కనుక జేన్ వెంటనే తల్లి ఉన్న గ్రామానికి చేరుకున్నది. అక్కడ ఒక హోటల్‌లో వెయిట్రెస్‌గా పని చేస్తూ కొంతకొంతగా డబ్బు దాచుకున్నది. అందుకోసమని ఉద్యోగం కూడా చాలా బుద్ధిగా

చేసేది. ఆమెకు మంచి వెయిట్రెస్ అని పేరు వచ్చింది. ఒకేసారి ఆమె పదమూడు ప్లేట్లను తీసుకుపోయేదట.



జేన్ ఆఫ్రికా సాహసయాత్ర 1957 మార్చి 13న మహా త్తరంగా మొదలయింది. అప్పటికి ఆమె వయసు 23. ఇంగ్లాండ్ నుంచి బయలు దేరి మూడు వారాల పాటు పడవలో ప్రయాణించి జేన్ కీన్యా చేరుకున్నది. మొంబాసా నగరం నుంచి రైలు దారిలో క్లో వాళ్ల దగ్గరికి బయలుదేరింది. సరిగ్గా ఆ రోజు ఏప్రిల్ 3. అంటే జేన్ పుట్టిన రోజు. రైలు దిగి దుమ్ము రోడ్ల మీద పయనిస్తూ నానా కష్టాలు పడి గమ్యం చేరుకున్న తరువాత అక్కడ జేన్‌కు ఆనందంగా పుట్టినరోజు కేక్‌తో పాటు చక్కని పార్టీ ఏర్పాటయి ఉండడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

ఆఫ్రికా చేరిన మొట్టమొదటి రోజునే జేన్ ఒక జిరాఫీని చూచింది. అయితే అది బందీగా మాత్రం లేదు. మామూలుగా మన దేశంలో పశువులు, గాడిదలలాగ అది ఒక రోడ్డు పక్కన హాయిగా పరుగులు పెడుతున్నది. ఆ దృశ్యాన్ని చూచి జేన్ ఎంతమాత్రం నమ్మలేక పోయింది. తనకు అంతకన్నా గొప్ప బర్త్‌డే బహుమానం మరొకటి ఉండదని ఆమె అనుకున్నది.

క్లో వాళ్ల వ్యవసాయ క్షేత్రంలో తాను మహా ఉంటే కొన్ని వారాలు మాత్రమే ఉండగలదు. వాళ్లు ప్రేమతో పిలిస్తే చుట్టంగా వచ్చింది తాను. ఉండిపోవడం కుదరదు. ఆఫ్రికాలోనే ఉండాలంటే మరి అక్కడ ఉద్యోగం సంపాదించాలి. జేన్‌కు నిజంగా అదృష్టం



# 7

# కొడుకు పుట్టాడు

ఫొటోగ్రాఫర్‌గా వచ్చిన హ్యూగో ఫన్ లావిక్‌కు జేన్‌తో మంచి నేస్తం ఏర్పడింది. నిజానికి వాళ్లిద్దరి స్వభావాలు వేరు. హ్యూగో కొంచెం రాచరికం పద్ధతిలో బిగువుగా ఉంటాడు. అన్ని పనులు పద్ధతిగా సాగాలి అంటాడు. అయినాసరే వాళ్లిద్దరూ కలిసి బాగా పని చేయగలిగారు. చింపాంజీల తీరును గురించి వాళ్లిద్దరూ క్యాంప్‌కు తిరిగి వచ్చిన తరువాత చాలా చర్చించుకునే వారు. కొంతకాలానికి వాళ్లిద్దరి మధ్యన ప్రేమ మొదలయింది. 1964 మార్చి 28న వాళ్లు లండన్‌లో పెళ్లి చేసుకున్నారు. పెళ్లి కొరకు తయారు చేసిన కేక్ పైన డేవిడ్ గ్రేబియార్డ్ నమూనాలో మట్టి బొమ్మను తయారు చేయించి నిలబెట్టారు. ఇంట్లో కూడా డేవిడ్, గోలియాత్, ఫ్లో, ఫిఫీ మరెన్నో చింప్ నేస్తాల ఫొటోలను అలంకారాలుగా పెట్టుకున్నారు.

నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వారు జేన్ పరిశోధన కొరకు మరిన్ని నిధులను ఇచ్చారు. కాంప్ తీరు మారింది. చాలామంది

పరిశోధన విద్యార్థులు జేన్‌తోబాటు గోంబీకి వచ్చారు. 1965లో అక్కడ భవనాలు కట్టడం మొదలయింది. వాతావరణంలో విడిగా కనిపించకూడదని ఆ ఇళ్లమీద కూడా బాగా గడ్డి పెంచారు.

ఇక చింప్ పరిశోధన కూడా బాగా సాగింది. వాటి కుటుంబాల గురించిన అవగాహన కూడా మారింది. మామూలుగా చింపాంజీల గుంపు అంటే ఒక మగ చింప్, దానితోబాటు మరెన్నో ఆడ చింప్‌లు ఉంటాయని అప్పటివరకు అనుకున్నారు. కానీ అది నిజం కాదని తెలిసింది. ఒక గుంపులో మగ చింప్‌లు కూడా చాలానే ఉన్నాయని తెలిసింది. జేన్‌కు బాగా తెలిసిన గుంపులో మొత్తం 50 చింపాంజీలు ఉండేవి. ఆ గుంపు తమదిగా గుర్తించుకున్న ఒక ప్రాంతంలో మాత్రమే తిరిగేది. పెరిగిన ఒక మగ చింపాంజీ నాయకుడుగా కనీసం పది సంవత్సరాల పాటు కొనసాగడం గుర్తించింది. లీడర్ చింపాంజీ మరీ పెద్దదయి బలహీన పడిందని తెలిసినప్పుడు వయసులో ఉన్న మగ చింపాంజీలు నాయకత్వం కొరకు పోటీ పడడం కూడా జేన్ బృందం వారు గమనించారు. జేన్ మొదట వెళ్లినప్పుడు చింపాంజీల గుంపులో నాయకుడిగా గోలియాత్ ఉండేది. ఆ తరువాత మైక్ అనే చింపాంజీ లీడర్ అయ్యింది. అయితే అది పెద్ద శరీరం, బలము కలిగింది కాదు. తెలివితేటలు మాత్రం దానికి బాగా ఉన్నాయి. ఆ రకంగా మైక్ మిగతా వాటిమీద పెత్తనం చలాయించి భయమూ, గౌరవమూ కలిగి ఉండేట్టు చేయగలిగేది. ఆడ చింపాంజీలలో ఫ్లోకు పెద్దతనం దక్కింది. 1964లో దానికి మరొక



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jane+Goodall**

* * *